తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

బుధవారం 18 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8



Follow :

## యూరియా బస్తాల బుకింగ్‌లో

# అవకతవకలు..?



**పి.ఏ.పల్లి, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):** రాష్ట్రంలో యూరియా ఎరువుల కొరత నేపథ్యంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఫెర్టిలైజర్ యాప్‌లో యూరియా బస్తాలు అప్లోడ్ చేసిన వెంటనే కేవలం 10 సెకన్లలోనే పూర్తిగా బుక్ అవు తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణ రైతులకు బుకింగ్ చేసే అవకాశం దొరకకముందే స్టాక్ ముగిసి పోతుండటం పై అనుమానాలు వ్యక్త మవుతున్నాయి.

**వ్యవసాయ శాఖ అధికారులపై ఆరోపణ జేస్తున్నరైతులు**

కొంతమంది ఎరువుల దుకాణదారులు దళారులతో కుమ్మక్కై,యాప్‌లో బస్తాలు అప్లోడ్ చేసే సమయాన్ని ముందుగానే వారికి వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేస్తున్నట్లు తెలుస్తోంది.కొన్ని సందర్భాల్లో అధికారిక సమయానికి 1?2 నిమిషాల ముందుగానే స్టాక్ అప్లోడ్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో సాధారణ రైతులు యాప్‌లో బుకింగ్ చేసుకునేలోపే స్టాక్ పూర్తిగా అయిపోతుంది. యాప్‌లో యూరియా బస్తాలు ఎప్పుడు అప్లోడ్ అవుతాయో స్పష్టమైన సమాచారం అందరికీ అందుబాటులో లేకపోవడంతో రైతులు గందరగోళానికి గురవుతున్నారు.అధికారుల నుంచి సరైన సమయానికి సమాచారం అందక పోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోంది. చదువు రాని రైతులు 'మీసేవ' కేంద్రాల ద్వారా బుక్

మిగతా 2లో

- గత పది సంవత్సరాలుగా పి.ఏ.పల్లి మండలంలో వ్యవసాయ శాఖ లో రాజ్యం ఏలుతున్న మండల వ్యవసాయ శాఖ అధికారి..!
- రైతులకు సకాలంలో యూరియా అందించడం లో విఫలమైన వ్యవసాయ శాఖ అధికారిని బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్న రైతులు

## దోమల దాడితో ఆసుపత్రుల బాట..!

- ఎంపీడీవోకు ఫిర్యాదులే గాని చర్యలేమీ లేవు



**మాడుగులపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 13 (జనం సాక్షి) :** పూసలపాడు గ్రామంలోని దళిత కాలనీలో మురుగు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. కాలువలు శుభ్రం చేయకపోవడంతో ఇళ్ల ముందు మురుగు నీరు పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది.కాలనీలో దోమలు విపరీతంగా పెరిగి చిన్నారులు, వృద్ధులు తరచూ జ్వరాలతో ఆసుపత్రుల బాట పట్టాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం సమయాల్లో దుర్వాసన, దోమల దాడి కారణంగా ఇళ్ల బయట నిలబడలేని పరిస్థితి నెలకొంది.ఈ సమస్యపై మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)కి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి శాశ్వత పరిష్కారం చూపలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఫిర్యాదులు చేస్తున్నాం హామీలు వస్తున్నాయయి కానీ చర్యలు మాత్రం కనిపించడం లేదు అని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మేము మనుషులం కాదా? మా కాలనీలో ఇలా మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల ఊపిరాడని పరిస్థితి. పిల్లలు జ్వరాలతో ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. అధికారులకు చెప్పినా స్పందన లేదు అని మహిళలు వాపోతున్నారు.తక్షణమే కాలువలను శుభ్రం చేసి శాశ్వత పరిష్కారం చూపించాలని, లేదంటే ఉన్నతాధికారులను ఆశ్రయించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

జనంసాక్షి 14 Feb 2026 - Page 8 https://epaper.janamsakshi.org/clip/452439

## పూసలపాడులో జనంసాక్షి వార్తకు స్పందన

విలేకరికి గ్రామస్తుల కృతజ్ఞతలు

3లో

## దేవాలయ అభివృద్ధికి సహకరిస్తా

### నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కూ నీదూరు జైవీర్ రెడ్డి

**హాలియా ఫిబ్రవరి 17 జనంసాక్షి**

అనుముల మండల పరిధిలోని పేరూరు గ్రామంలో శ్రీ శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ స్వయంభు సోమేశ్వర దేవాలయాన్ని మంగళవారం నాడు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే. కుందూరు జైవీర్ రెడ్డి సందర్శించి ఆలయ అర్చకుడు రాకేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి ఘన స్వాగతం పలికారు అనంతరం పట్టు వస్త్రాలతో సన్మానించి ఆలయ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల్ చంద్ర రెడ్డి మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపూలు యాదగిరి యాదఈదయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## తక్కువ సమయం, తక్కువ కార్మిక శక్తితో వ్యవసాయ పనులు పూర్తి చేయడం అత్యవసరం

- శాసనసభ సభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి
- హాలియా డివిజన్‌లో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ ప్రారంభం..

3లో

# ట్రాక్టర్ ట్రక్కుల దొంగల అరెస్టు

- దొంగతనం కేసు ఛేదించిన చింతకాని పోలీసులు
- రూ. 6.90 లక్షల విలువైన మూడు వాహనాలు స్వాధీనం

సబ్-ఇన్స్పెక్టర్ వీరేందర్



**చింతకాని , ఫిబ్రవరి 17 (జనంసాక్షి):** చింతకాని మండలంలో గత ఏడాది ఆగస్టు నెలలో జరిగిన ట్రాక్టర్ ట్రక్కుల దొంగతనం కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ప్రొద్దుటూరు గ్రామంలో ఇంటి ముందు రోడ్డుపై నిలిపిన రెండు ట్రాక్టర్ ట్రక్కులు, అలాగే కొనిజెర్ల మండలం పెద్ద మునగాల గ్రామానికి చెందిన మరో ట్రాక్టర్ ట్రక్కును గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి సమయంలో దొంగిలించగా, ఈ ఘటనలపై చింతకాని మరియు కొనిజెర్ల పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసినట్లు చింతకాని ఎస్సై వీరేందర్ తెలిపారు. విచారణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం దబ్బాకుపల్లి గ్రామానికి చెందిన చింతల నరేంద్ర, మువ్వల ఉదయ్ కిరణ్‌లను నిందితులుగా గుర్తించినట్లు తెలిపారు. గతంలో చింతల నరేంద్ర వద్ద నుంచి ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్ ట్రక్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మంగళవారం నామవరం క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీల సందర్భంగా మువ్వల ఉదయ్ కిరణ్ వద్ద ఉన్న మరో ట్రాక్టర్ ట్రక్కును పోలీసులు పట్టుకుని రికవరీ చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం ఖమ్మం కోర్టుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. మొత్తం మూడు ట్రాక్టర్ ట్రక్కుల విలువ సుమారు రూ. 6,90,000/- ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. దొంగలను పట్టుకుని వాహనాలను రికవరీ చేసిన ఎస్సై వీరేందర్ సిబ్బందిని వైరా సీఐ వై.వి. ప్రసాద్, వైరా ఏసీపీ ఎస్. సారంగపాణి అభినందించారు.

## యూరియా బస్తాల బుకింగ్‌లో అవకతవకలు..?

చేసుకోవాలని ప్రయత్నించినా,అక్కడ ఒకరు లేదా ఇద్దరికి బుకింగ్ చేసే లోపు స్టాక్ ఐపోతుండటం వల్ల మిగతావారు నిరాశ చెందుతున్నారు.ఈ లోపు దళారులు పెద్ద ఎత్తున బస్తాలు బుక్ చేసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు.ఈ పరిస్థితుల కారణంగా చిన్న మరియు అక్షరాస్యతలేని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.యూరియా అవసరమైన సమయంలో అందుబాటులో లేకపోవడం వల్ల పంటలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**-గత కొన్ని సంవత్సరాలుగా పి.ఏ.పల్లి మండలంలో తిష్ట వేసిన మండల వ్యవసాయ శాఖ అధికారి**

**- బదిలీ లేదు..ఏం లేదు.. నేనే రాజు నేనే మంత్రి అన్నట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి తీరు వ్యవహారం..!**

ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు దృష్టి సారించి సదరు అధికారిని పి.ఏ.పల్లి మండలం నుంచి బదిలీ చేయాలని రైతులు ఆరోపిస్తున్నారు. గత పది సంవత్సరాలుగా పి.ఏ.పల్లి మండలంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రాజ్యం ఏలుతున్నడని పి.ఏ.పల్లి మండలంలో ఆటుపోట్లు తెలుసు కొని రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండల వ్యాప్తంగా రైతులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా యూరియా బుకింగ్ యాప్ లో పారదర్శకత పెంచాలని,అప్లోడ్ సమయాలను ముందుగానే అధికారికంగా ప్రకటించాలని, దళారుల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య



**రామన్నపేట, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):** రామన్నపేట మండలంలోని వెల్లంకిలో ఈ నెల 23,24వ తేదీల్లో నిర్వహించే సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో కలసి శిక్షణా తరగతుల కరపత్రాన్ని ఆవిష్క రించి అనంతరం మాట్లాడుతూ.. మండలంలో సిపిఎం నాయకత్వానికి సైద్ధాంతిక, రాజకీయ అవగాహన పెంచేందుకు 200 మందితో రెండు రోజులపాటు వెల్లంకి గ్రామంలో రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన నిలిచి నిరంతరం సిపిఎం ఉద్యమిస్తుందని ఈ తరుణంలో మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఉద్యమిస్తున్నామని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100పడకల హాస్పిటల్ గా మార్చి నూతన భవనం నిర్మించి డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని , ధ్వంసమై ప్రమాదకరంగా మారిన రోడ్లను వెంటనే నూతన రోడ్లుగా మార్చాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చిట్యాల నుండి భువనగిరి వరకు ప్రధాన రోడ్డును నాలుగు లైన్లు గా మార్చాలని డిమాండ్ చేశారు. రాజకీయ శిక్షణా తరగతుల్లో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిణామాలను చర్చించి భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ చేయటం జరుగుతుందని సిపిఎం మండలం నాయకత్వం అధిక సంఖ్యలో హాజరయ్యి జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య,వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరేళ్ళ నర్సింహా చారి,బోయిని ఆనంద్, కందుల హనుమంతు,కల్లూరి నాగేష్, జంపాల అందాలు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గౌరిగె సోములు, గన్నేబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్, వేముల సైదులు,తొలుపునూరి శ్రీనివాస్, ఆవనగంటి నాగేష్, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, తాళ్లపల్లి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హాలియా సాగర్ ఎడమకాలువ వంతెన పై టీవీస్ వాహనాన్ని డి కొట్టిన లారీ

జనంసాక్షి పెద్దవూర ఫిబ్రవరి 17

హాలియా పట్టణం శివాలయం సమీపంలో ఉన్న సాగర్ ఎడమ కాలువ వంతెన పై టీవీస్ వాహనాన్ని లారీ డికొట్టింది. వాహనం పై వెళ్తున్న భార్య భర్త ఇద్దరు స్పాట్ లొ మృతి చెందారు. వారిది పెద్దవూర మండలం కొత్తగూడెం గ్రామం,భర్త వెంకటయ్య (55) భార్య మల్లమ్మ (45) భార్య భర్తలు పెద్దవూర మండలం బట్టుగూడెం శివాలయానికి వెళ్లి తిరిగి వారి అమ్మగారి ఊరు కొట్టాల, కి వస్తున్నారు.హాలియా వంతెన సమీపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది.సంఘటన స్థలానికి చేరుకున్న హాలియా సీఐ సతీష్ రెడ్డి ధర్యాప్తు ప్రారంభించారు. లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు పోలీసులు,మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నాగార్జునసాగర్ కమలం నెహ్రూ అస్పత్రికి తరలించారు పోలీసులు.





## చండూరు మున్సిపల్ నూతన చైర్మన్‌కు ఘన సన్మానం

**చండూరు ఫిబ్రవరి 17 (జనంసాక్షి)**ఫచండూరు మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కోడి శ్రీనివాసులును పట్టణానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారు లు బోయపల్లి హనుమంతు, వడ్డేపల్లి సుబ్బయ్య, వడ్డేపల్లి సురేష్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.సన్మాన అనంతరం వారు చైర్మన్‌తో మాట్లాడుతూ.. చండూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా పట్టణ విస్తరణకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని విన్నవించారు.” కోడి శ్రీనివాసులు నాయకత్వంలో చండూరు మున్సిపాలిటీ మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశిస్తున్నాము. పట్టణ పురోభివృద్ధికి మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ.. పట్టణ సమస్యల పరిష్కారానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం కృషి చేస్తానని చైర్మన్ కోడి శ్రీనివాసులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.





## పార్టీ గీతలు దాటి పట్టణ పురోగతికి కృషి చేస్తా

### మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్

**భువనగిరి, ఫిబ్రవరి 17 (జనంసాక్షి)**

భువనగిరి మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తాంగ్గెళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ కు పట్టణ ప్రముఖులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ భేదాలకు అతీతంగా పట్టణ అభివృద్ధే తన ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పట్టణంలో మౌలిక వసతుల విస్తరణ, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.ఈ సన్మాన కార్యక్రమాన్ని 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పట్టణ అభివృద్ధిలో తమ పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 16వ సామాజిక తనిఖీపై సమీక్ష

**❑ఒక లక్ష ఇరవై ఎనిమిది వేల 377 రికవరీ ❑పదివేలు రూపాయలు పెనాల్టీ**

**❑ సామాజిక తనిఖీ సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీసిఈఓ శిరీష**



**పెన్ పహాడ్, ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** 16వ సామాజిక తనిఖీ సమీక్షను మండల కేంద్రంలోని పేదరిక నిర్మూలన సంస్థ సెల్ఫ్ కార్యాలయంలో మండల స్థాయి ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సమీక్షను జిల్లా జెడ్పి సీఈఓ,డిఆర్డిఓ అధికారి శిరీష ఆధ్వర్యంలో చేపట్టారు.ఎస్ఆర్ లు చేసిన అన్ని గ్రామాల సమీక్ష నివేదికను పరిశీలించి ఆయా గ్రామాల లోపాలను సవరణ చేసుకోవాలని తెలిపారు.ఈ సమీక్షలో జడ్పీ సీఈవో శిరీష 01-04- 2025 నుండి 31-3-2025 వరకు జరిగిన పనుల వివరాలు తెలిపారు.మండలంలో మొత్తం 779 మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి పనులు జరగగా 8 కోట్ల 38 లక్షల 71 వేల 75 రూపాయలు చెల్లించినట్లు తెలిపారు.మెటీరియల్ ఖర్చులకు కు 67 లక్షల 77,350 రూపాయలు చెల్లించినట్లు తెలిపారు.మొత్తం తొమ్మిది కోట్ల 6లక్షల 48వేల 428 రూపాయలను ఉపాధి హామీ కూలీలకు బిల్లు చెల్లించినట్లు తెలిపారు.అనంతరం మండలంలో కొన్ని గ్రామాలలో జరిగిన అవకతవకలపై 1,28,370 రూపాయలు రికవరీ చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్,అధికారులను ఆదేశించారు.కొన్ని పనుల్లో జరిగిన జావ్యం కారణంగా పదివేల రూపాయలు పెనాల్టీ వేసినట్లు తెలిపారు.మస్టర్లలో కొట్టివేతలు ఎక్కువగా ఉన్న గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ మందలించారు.ఉపాధి హామీ డబ్బులు చెల్లించే అన్నారం గ్రామానికి చెందిన బిపిఎం సాంబయ్య పై ఫిర్యాదులు రాగా ఎంపీడీఓ పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీడి పవన్ కుమార్,లచ్చిరాం నాయక్,అసిస్టెంట్ విజిలెన్స్ ఆశరాణి,ఎంపీడీవో జానయ్య,ఏపీఓ రవి,ఎస్ఆర్పి రంజిత్,ఈసీ మహేష, టిఏ ఏక స్వామి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు...

## పొదల మాటున పసికందు రోదన..



**కోదాడ, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):** సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో అప్పుడే పుట్టిన ఒక ఆడ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు ముళ్లపొదల్లో వదిలి వెళ్లిన హృదయవిదారక ఘటన వెలుగులోకి వచ్చింది. పొలంలో పనికి వెళ్తున్న కూలీలకు ముళ్లపొదల్లో నుంచి పసిపాప ఏడుపు వినిపించడంతో ఈ విషయం బయటపడింది. స్థానికులు వెంటనే స్పందించి పసికందును సురక్షితంగా బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. శిశువును వదిలి వెళ్లిన కన్నవారి కోసం లేదా గుర్తు తెలియని వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. తల్లి ఒడిలో ఉండాల్సిన పసిపాపను ఇలా నిర్దాక్షిణ్యంగా వదిలేయడంపై స్థానికులు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.



## తక్కువ సమయం, తక్కువ కార్మిక శక్తితో వ్యవసాయ పనులు పూర్తి చేయడం అత్యవసరం

- శాసనసభ సభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి
- హాలియా డివిజన్‌లో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ ప్రారంభం..

**హాలియా, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):**
స్థానిక మండల వ్యవసాయ మార్కెట్ యార్డ్ హాలియాలో డివిజన్ పరిధిలో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ సభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో తక్కువ సమయం, తక్కువ కార్మిక శక్తితో వ్యవసాయ పనులు పూర్తి చేయడం అత్యవసరమని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో రైతులు సమయానుకూలంగా వ్యవసాయ కార్యక్రమాలు చేపట్టి అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. రైతులకు అధునాతన పద్ధతులపై అవగాహన కల్పించడం, ఉత్పాదకత పెంచడం లక్ష్యంగా వ్యవసాయ శాఖ యంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీతో పనిముట్లు అందజేస్తోందని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన రైతులకు వ్యవసాయ యంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీతో పనిముట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, నిడమనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకటి సత్యం, నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని సర్పంచులు, ఉపసర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ సహాయ సంచాలకురాలు ఎం. సరిత, వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో" రేస్" విద్యార్థుల ప్రభంజనం!

**99.56 పర్సంటైల్ తో సత్తా చాటిన రేస్ విద్యార్థులు..**

**జాతీయస్థాయి టాపర్ ను అభినందించిన చైర్మన్ బాణాల వసంత రెడ్డి..**



**కోదాడ, ఫిబ్రవరి 17(జనంసాక్షి):**
జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో వరుసగా అద్భుతమైన ప్రతిభను కనబరిచి,. ఉత్తమ ర్యాంకులు సాధించారు. సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ (సెషన్-1) ఫలితాలలో అకాడమీ విద్యార్థులు ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో మెరుగైన స్కోరు సాధించారు. కళాశాలకు చెందిన ముక్కా చరణ్ సాయి గౌడ్ 99.56 పర్సంటేల్ సాధించాడు.ఈ సందర్భంగా చైర్మన్ బాణాల వసంత రెడ్డి జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఏడాది మా సంస్థ నుండి గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు ఎన్ఐటీ , ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో మరియు జేఈఈ అడ్వాన్స్ ప్రవేశాలకు అర్హత సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా, ఒత్తిడి లేని వాతావరణంలో కాన్సెప్ట్ ఆధారిత బోధన అందించడం ద్వారా ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల కృషిని, అధ్యాపకుల అంకితభావాన్ని అభినందిస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఐఐటీ స్థాయికి చేర్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, సాంబశివరావు, సతీష్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ కృష్ణ కౌండిన్యకు
## సాహిత్యశ్రీ పురస్కారం



**రామన్నపేట, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):**
అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ ఆధ్వర్యంలో భోపాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ కవి, రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్యకు 'సాహిత్యశ్రీ' పురస్కారం వరించింది. డాక్టర్ కృష్ణ కౌండిన్య చేస్తున్న సాహిత్య కృషికి ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వీరేంద్ర సింగ్ చేతుల మీదుగా సాహిత్యశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బందితోపాటు సాహితీ మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి బాసరాజు యాదగిరి, సృజన సాహితీ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్,డాక్టర్ సాగర్ల సత్తయ్యతో పాటు ఇతర కవులు, రచయితలు అభినందనలు తెలియజేశారు.

## మహిళా సమాఖ్య భవన శంకుస్థాపన, నూతన బోర్ మోటర్ ప్రారంభం



**నాంపల్లి, ఫిబ్రవరి 17 (జనంసాక్షి)**
నాంపల్లి మండలంలోని తుంగపాడు గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ పాలక మండలి ఏర్పడిన తరవాత అభివృధి పనులు వేగంగా జరుగుతూనే, రానున్న వేసవి కాలంలో ఏర్పడే నీటి ఎద్దడిని అరికట్టే విధంగా సర్పంచ్ కడారి శ్రీశైలం యాదవ్ అడుగులు వేస్తున్నారు. అందులోని భాగంగా గ్రామంలో నూతనంగా బోర్ వేయించి, మోటర్ ప్రారంభించారు. అదే విధంగా గ్రామంలో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంబించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నామీద గౌరవంతో,నమ్మకంతో నన్ను గెలిపించిన తుంగపాడు గ్రామ ప్రజల రుణం గ్రామాన్ని అభివృధి చేసి తిరుచుకుంటూ ,అభివృదిలో ప్రజలంతా నాకు అండగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు,గ్రామ పెద్దలు,పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొనారు.





## హుజూర్ నగర్ మున్సిపల్ లో నూతన పదవులు పొందిన వారికి ఘనంగా సన్మానం

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆశీస్సులతో, నూతనంగా పదవులు పొందిన హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ కి, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ కి, ఆరో వార్డు కౌన్సిలర్ శీలం నాగమణిశ్రీనివాస్ కి, హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గెల్లి రవికి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరి శివరాం యాదవ్ కి, జనరల్ సెక్రెటరీ గంజి శివ కి మంగళవారం పట్టణ 14వ వార్డ్ కాంగ్రెస్, సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కాంటెస్ట్ కౌన్సిలర్ కోలపూడి జ్యోతియోహాన్, ఇందిరాల నరసింహారావు, పెద్దారపు రామకృష్ణ, దుగ్గి సైదులు, ఇందిరాల నరేష్, ఇందిరాల వెంకటేష్, రమేష్, అయితే గాని చందు, కాటా సాయి, కాట గోపి, ఇందిరాల శివ గోపి, కోల్లపూడి విక్రమ్, కులుకులపల్లి సన్నీ, కుదుతొట్టి నిఖిల్ పాల్గొన్నారు.



# పూసలపాడులో జనంసాక్షి వార్తకు స్పందన

## విలేకరికి గ్రామస్తుల కృతజ్ఞతలు

**మాడుగులపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 17 జనంసాక్షి :**
నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పూసలపాడు గ్రామంలో నెలకొన్న దోమల బెడద పారిశుద్ధ్య లోపంపై జనం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనం క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను ఇచ్చింది గ్రామంలోని భయానక పరిస్థితిని, ప్రజలు వరుసగా ఆసుపత్రుల బాట పడుతున్న వైనాన్ని కళ్లకు కట్టినట్లుగా వార్త రూపంలో వెలుగులోకి తెచ్చిన జనం సాక్షి ప్రతినిధికి పూసలపాడు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**వార్త ప్రభావం అధికారుల ఉరుకులు పరుగులు**
గ్రామంలో ఎంపీడీవో కార్యాలయానికి ఫిర్యాదులు చేసినా ఫలితం లేని తరుణంలో, జనం సాక్షి లో వచ్చిన కథనం జిల్లా మండల అధికారుల దృష్టికి వెళ్ళింది దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు తక్షణమే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు జెసిపి సహాయంతో అక్కడున్న మురికి నీళ్లన్నీటిని పక్కకు పంపించే ప్రయత్నం చేశారు. వార్త ప్రభావంతో నిద్రమత్తు వీడిన అధికారులు క్షేత్రస్థాయిలో పనులు



ప్రారంభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజా సమస్యల గొంతుకగా జనం సాక్షి**
ఈ సందర్భంగా గ్రామ పెద్దలు యువత మాట్లాడుతూ మా గ్రామంలోని సమస్యను ధైర్యంగా వెలుగులోకి తెచ్చి, అధికారుల దృష్టికి చేరవేసిన జనం సాక్షి ప్రతినిధికి మేము రుణపడి ఉంటాము. ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి నిరూపించింది అని కొనియాడారు వార్త ప్రచురించిన జనం సాక్షి పత్రిక యాజమాన్యానికి క్షేత్రస్థాయిలో పనిచేసిన విలేకరికి పూసలపాడు ప్రజలు అభినందనలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో కూడా ఇలాగే ప్రజాపక్షాన నిలవాలని ఆకాంక్షించారు.

# హుజూర్ నగర్ మున్సిపల్ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తా

- ○వార్డులలోని అన్ని సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తా
- ○మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** హుజూర్ నగర్ మున్సిపాలిటిలోని అన్ని వార్డులలో మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అన్ని మౌలిక వసతులు కల్పించి మున్సిపాలిటి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని మంగళవారం మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటి సారి 20 వార్డులో మున్సిపల్ ఇంజనీర్ వినోద్ కుమార్, వాటర్ సప్లయ్ సిబ్బందితో కలిసి వార్డులోని వీధులలో పర్యటించారు. వార్డు ప్రజల నుండి సమస్యలను తెలుసుకుని సాధ్యమైనంత త్వరగా నీటి సమస్య, డ్రైనీజీ సమస్య, వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలని అధికారులకు చెప్పారు. అధేవిధంగా మున్సిపాలిటిలోని అన్ని వార్డులలోని సమస్యలను సాధ్యమైనంత త్వరగా తెలుసుకుని పరిష్కారానికి ప్రణాళిలను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వార్డు సభ్యులు పండ్ల హుస్సేన్, దొంతగాని జగన్, గండు అర్జున్, గుడెల్ల అంజి, గుడెల్ల రాంబాబు, మధుబాబు, బత్తిని కృష్ణ, కార్తీక్, గురుమూర్తి, మున్సిపల్ సిబ్బంది లతీఫ్, రషీద్, వేణు తదితరులు ఉన్నారు.

# కొత్తగుంపులో తీరిన కరెంటు కష్టాలు

**రూ.3.50 లక్షల వ్యయంతో 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభం**



**పినపాక, ఫిబ్రవరి 17(జనంసాక్షి):** పినపాక మండలంలోని జానంపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల కొత్తగుంపు గ్రామ ప్రజలకు నెలలుగా వేధిస్తున్న విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. సుమారు రూ.3,50,000 అంచనా వ్యయంతో చేపట్టిన విద్యుత్ పనులు పూర్తి చేసి, మంగళవారం నుండి 24 గంటల కరెంట్ సరఫరాను విద్యుత్ శాఖ అధి కారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ శాఖ డి.ఇ జీవన్ కుమార్, ఏ.ఈ వేణుగోపాల్ పాల్గొని జానంపేట సర్పంచ్ పూనెం ఉమామహేశ్వరి, ఉపసర్పంచ్ దాట్ల రాజేష్ ఆధ్వర్యంలో కొత్త కనెక్షన్‌ను ప్రారంభించారు. గ్రామ ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న అంతరాయ సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకున్నందుకు అధికారులు అభినందనలు అందుకున్నారు. ఈ సందర్భంగా డి.ఇ జీవన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా బాట ? పొలం బాట" కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. రైతులు విద్యుత్ సమస్యలు ఉంటే నేరుగా శాఖ అధికారులను సంప్రదించాలని, స్వయంగా లైన్ల జోలికి వెళ్లవద్దని సూచించారు. వ్యవసాయ మోటార్లకు ప్లాస్టిక్ స్టార్టర్లు, సురక్షిత బాక్సులు వినియోగించాలని సూచించారు. కొత్తగుంపులో 24 గంటల విద్యుత్ అందించడంలో సమన్వయంతో పనిచేసిన ఏ.ఈ వేణుగోపాల్‌ను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ వీరారెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ అహ్మద్, ఏఎల్ఎం మురళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరం వెంకటేశ్వరరావు, ఆవుల సునీల్, జరుపుల రాము, అత్తి లక్ష్మీనారాయణ, జానంపేట వార్డు సభ్యులు పాటిబండ్ల సత్య నారాయణ, పోలిశెట్టి హరీష్, పొనుగోటి చందర్ రావు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## లింగోటంలో వ్యవసాయ భూమి వద్ద

# 11కేవీ వైర్ చోరీ

**సంఘటన స్థలిని పరిశీలించిన గ్రామ పెద్దలు,పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతు**

**నాంపల్లి, ఫిబ్రవరి 17 (జనంసాక్షి)** మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో సోమవారం రాత్రి బెక్కం బిక్షమయ్య అనే రైతు వ్యవసాయ భూమి వద్ద నుండి 11 కేవీ వైర్ ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు.రైతు తెలిపిన వివరాల ప్రకారం తన వ్యవసాయ భూమికి 11 కేవీ కరెంట్ సప్లై అవసరం ఉండగా విద్యుత్ శాఖ వారికి, అర్జీ పెట్టుకొని దానికి సంబంధించిన రుసుము చెల్లిస్తే దానిని గడ్డి సైదయ్య అనే గుత్తేదారుడికి ఇవ్వగా ఏడు స్తంభాలు నాటి వాటికి మూడు వరసల వైరు లాగి , శివరాత్రి పండగ కావడంతో కనెక్షన్ ఇవ్వకుండా వదిలేశారు. ఇదే అదునుగా భావించిన దొంగలు సోమవారం రాత్రి 150 మీటర్ ల 11 కెవి వైర్ ను అపహరించారు. ఇట్టి విషయం తెలుసుకొని గ్రామ సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు సంఘటన స్థలిని పరిశీలించారు,అంతరం నాంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ గారికి పిర్యాదు చేశాను అన్నారు.





## పదవ తరగతి విద్యార్థులకు

# పరీక్షల సామాగ్రి పంపిణీ

**కల్లూరు ఫిబ్రవరి 17(జనంసాక్షి)** అశ్రీ సొసైటీ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 71 మందికి పరీక్షల సామాగ్రి నీ ఎంఈఓ పత్తిపాటి నివేదిత, ఇంచార్జ్ హెడ్మాస్టర్ జె .నాగలక్ష్మి ఆధ్వర్యంలో, పలువురు ఉపాధ్యాయులు కలసి మంగళవారం పంపిణీ చేశారు. సుమారు 15 వేల రూపాయల విలువ కలిగిన రైటింగ్ ప్యాడ్.పెన్స్ .పెన్సిల్స్ .ఈరేజర్స్ .షార్ప్నర్స్. తదితర మెటీరియల్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి హెచ్ఎం నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ప్రణాళికా ప్రకారంగా పదవ తరగతి పరీక్షలకు ధైర్యంగా సిద్ధమై మంచి మార్కులతో ఉత్తమ ర్యాంకులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ ఉదారంగా అందించిన ఆశ్రీ సొసైటీ వ్యవస్థాపకులు. నిర్వాకులుప్రపూర్ణ కిషోర్ రెడ్డి. ఖమ్మం ఇంచార్జ్ తల్లపురెడ్డిశేషి రెడ్డి కి పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ వ్యవస్థ పై అధికారుల సమీక్ష

**సౌర విద్యుత్ ఉత్పత్తి, పనుల వేగవంతం పై సమీక్ష**



**బోనకల్, ఫిబ్రవరి 17 (జనం సాక్షి):** బోనకల్ మండల కేంద్రంలో గల ఎస్సార్ కళ్యాణ మండపం నందు మంగళవారం నాడు టిజి ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ ఐపిసి వెంకటరమణ,చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్ కె.రాజు చౌహాన్ అధ్యక్షతన డిఎం/రెడ్కో, సూపర్డెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ రీజనల్ ఇంజనీర్ సబ్ ఇంజినీర్లు, ఎన్పీడీసీఎల్ సిబ్బంది మరియు వెండర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు ఖమ్మం జిల్లా పరిధిలోని మోడల్ సోలార్ పథకం కింద గృహ వినియోగదారుల కోసం 2 కిలోవాట్ ఆన్ గ్రిడ్ సౌర విద్యుత్ వ్యవస్థలు మరియు వ్యవసాయ మోటర్లకు 7.5 కిలోవాట్ గ్రౌండ్ మౌంటెడ్ సౌర ప్లాంట్ల వ్యవస్థ బలోపేతంపై జరిగింది.సమావేశంలో విద్యుత్ వ్యవస్థ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, సాంకేతిక అంశాలపై చర్చించడం, భద్రతా ప్రమాణాలు పాటించడం మరియు పనుల అమలును వేగవంతం చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గృహ స్థాయిలో సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం ద్వారా పునరుత్పాదక శక్తి వినియోగం అభివృద్ధి చెందుతుందని అధికారులు తెలిపారు.అన్ని సంబంధిత అధికారులు మరియు వెండర్లు సమన్వయంతో పనిచేసి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సూపరడెంట్ ఇంజనీర్ ఈ.శ్రీనివాసా చారి డివిజనల్ ఇంజనీర్స్ ఓ ఎండమ్ సత్యనారాయణ, మధిర డివిజనల్ ఇంజనీర్ బి. శ్రీనివాసరావు, రెడ్కో మేనేజర్ పి.అజయ్,ఏడీఈలు బోనకల్ వైవీ ఆనంద్ కుమార్,మధిర అనురాధ, ఏఈ టి. మనోహర్, సబ్ ఇంజనీర్ హరి ప్రవీణ్, పలు మండలాల ఏఈలు సబ్ ఇంజనీర్లు బోనకల్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో జయ విద్యార్థుల ప్రతిభ



**సూర్యాపేట (జనంసాక్షి):** జేఈఈ మెయిన్స్ 2026 పరీక్ష ఫలితాల్లో తమ కళాశాల నుండి 23 మంది విద్యార్థులు ఆల్ ఇండియా స్థాయిలో 90 ఆపైన పర్సంటైల్స్ సాధించినట్లు జిల్లా కేంద్రంలోని జయ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీ.శ్రీనిక 99.39, ఎం.రితిన్ శెట్టి 99.23, సిహెచ్.శివకుమార్ 99.09, సాయి రిత్విక్ 98.84, ఎస్.కె.నేహా 98.57, ఆశువర్ధన్ రెడ్డి 98.42, ఎండి.హదియ 96.96, జీ.వంశీ 96.09, జీ.హర్షిత 95.92, గౌతమ్ కుమార్ 95.71, డి.సిరి 95.39, ఎం.హర్షిత 93.95, ఎం.నవ్యశ్రీ 93.91, మేఘరాజ్ 93.61, హరీష్ వర్మ 92.48, ఎన్.హరిణి 91.92, జీ.మనో వర్షిత 91.9, జ్ఞాన సాయి 91.5, అభినవరెడ్డి 90.95, నాగ నక్షత్ర 90.63, తరుణ్ తేజ్ 90.02 పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఈ ఫలితాల సాధనకు కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, అధ్యాపకులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ మండలం ఫిబ్రవరి 17 (జనంసాక్షి)** వలిగొండ మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన పల్ల భూలక్ష్మమ్మ , అనారోగ్యంతో బాధపడుతున్న తోట లక్ష్మి కుటుంబాలను కాంగ్రెస్ మండల నాయకుడు ఐటిపాముల రవీంద్ర మంగళవారం పరామర్శించారు. అనంతరం వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 5,000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గండికోట ఐలయ్య, వరికుప్పల మురళీధర్, అశోక్ రెడ్డి, బొట్టు నరహరి తదితరులు పాల్గొన్నారు.



# కనిపించిన నెల వంక

## రేపటి నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం

- ✧రేపటి నుండి కఠోర ఉపవాస దీక్షలు ప్రారంభం
- ✧రంజాన్ మాసం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన మస్జిద్లు
- ✧రేపటి నుండి మోగనున్న రంజాన్ మాస సైరన్లు



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):** సౌదీ అరేబియాలో నెలవంక కనిపించిన మరుసటి రోజు భారతదేశంలో రంజాన్ ఉపవాసాలు ప్రారంభమవుతాయి. మంగళవారం సౌదీలో నెలవంక కనిపించడంతో బుధవారం నుండి సౌదీలో ఉపవాసాలు ప్రారంభించారు. మనదేశంలో గురువారం నుండి పవిత్ర రంజాన్ ఉపవాసాలు ప్రారంభం అవుతాయి. పవిత్ర రంజాన్ ఉపవాసలతో ముస్లింలు ఎంతో కఠోర రంజాన్ ఉపవాస దీక్షలు పాటిస్తారు. ముస్లింల పవిత్ర దైవ గ్రంథం ఖురాన్ అవతరించినది రంజాన్ మాసంలోనే. రంజాన్ పండుగకు మరో పేరు ఈద్ ఉల్ ఫితర్. రంజాన్ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన ప్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. పండుగ అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుంది. పండుగ మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది. ముస్లింలు చాంద్రమాన కేలండర్ ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామియ కేలండర్ తొమ్మిదవ నెల రంజాన్. దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం దివ్య ఖురాన్ గ్రంథం రంజాన్ మాసంలో అవిర్భవించడమే. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ప్రత్యేకత.

**రంజాన్ ఉపవాసాలు ఎందుకు ఉంటారు:**

రంజాన్ సమయంలో ఉపవాసం ఉండడం అనేది ముస్లిం సోదరులకు తప్పనిసరి. ఆరాధనా, ఉపవాసం అనేవి అల్లాకు భక్తులను చేరువ చేసే మార్గంగా చెప్పుకుంటారు. రంజాన్ సమయంలో ఉపవాసం ఉండడానికి ఇంకా అనేక కారణాలను వివరిస్తారు. రంజాన్ నెలలో ఉపవాసం ఉండడం అనేది అల్లా పట్ల భక్తిని చూపించే ఒక మార్గం. అల్లా వారికి ఇచ్చిన ఆనందకరమైన జీవితానికి కృతజ్ఞతలు వ్యక్తపరిచే మార్గంగా కూడా చెప్పుకుంటారు. రంజాన్ నెలలో ఉపవాసం అనేది స్వీయ క్రమశిక్షణను, స్వీయ నియంత్రణను పాటించడమేనని ముస్లింలు అంటారు. శారీరక కోరికలను అదుపులో ఉంచుకోవడానికి ఆధ్యాత్మిక అంశాలపై దృష్టి పెట్టడానికి రంజాన్ ఉపవాసం ఉపయోగపడుతుంది. రంజాన్ నెలలో ఉపవాసం ఉండడం వల్ల ఆకలి, దాహంపై నియంత్రణ వస్తుంది. తినడానికీ, తాగడానికి తగినంత సౌకర్యాలు లేని వారి కష్టాలను కూడా మీరు అర్థం చేసుకోవచ్చు. రంజాన్ ఉపవాసం వలన దాన ధర్మాలు చేయాలన్న ఆలోచన కూడా వస్తుంది. రంజాన్ సమయంలో ఉపవాసం ఉండడం వల్ల ఆత్మ శుద్ధి అవుతుందని అంటారు. ఆధ్యాత్మిక అవగాహన కూడా పెరుగుతుందని చెబుతారు. మీ పాపాలకు క్షమాపణ కోరే సమయం కూడా ఇదేనని అంటారు. రంజాన్ అనేది కుటుంబం సమాజం కలిసి చేసే పండుగ. ఉపవాసం విరమించేటప్పుడు భోజనాన్ని కలిసి పంచుకొని తింటారు. ఇది బంధాలను బలోపేతం చేస్తుంది. కుటుంబ సభ్యులతో బంధాలను నిర్మించుకోవడానికి ఇది ఒక మంచి సమయం. రంజాన్ అనేది ముస్లిం సోదరులకు ఆధ్యాత్మిక నెల. ఇది స్వీయ నియంత్రణను కూడా అందిస్తుంది. అల్లా పట్ల భక్తిని చాటి చెబుతుంది. రంజాన్ నెల అంతా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు ఉపవాసాలు, ప్రార్థనలు, దానాలతో బిజీగా ఉంటారు.

**రంజాన్ నెలలో తారవీ నమాజ్ ప్రత్యేకత:**

పవిత్ర ఖురాన్ రంజాన్ మాసంలో అవతరించిన సందర్బంగా ముస్లింలు ప్రతి రోజు అయిదు పూటల నమాజ్ తో పాటు రంజాన్ మాసంలో రాత్రి వేళల్లో ప్రత్యేక తరావీ నమాజ్ చేస్తారు. తరావీ నమాజ్ లో ఖురాన్ పఠనం ఉంటుంది. దీనిని ముస్లింలు ఎంతో భక్తి శ్రద్దలతో అమలు చేస్తారు.

**రంజాన్ నెలలో జకాత్ గొప్ప విశేషం:**

జకాత్ రంజాన్ నెలలో మరొక విశేషం అత్యధిక దానధర్మాలు చేయడం. సంపాదనాపరులైనవారు సంపన్నులైనవారు రంజాన్ నెలలో జకాత్ ఆచరించాలని ఖురాన్ బోధిస్తోంది. ఆస్తిలో నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని జకాత్ అని అంటారు. జకాత్ పేదల ఆర్థిక హక్కుగా పేర్కొంటారు. దీని ప్రకారం ప్రతి ధనికుడు సంవత్సరాంతంలో మిగిలిన తన సంపద నుండి 30 శాతం చొప్పున ధన, వస్తు, కనకాలను ఏవైనా నిరుపేదలకు దానంగా యిస్తారు. పేదవారు కూడా అందరితో పాటు పండుగను జరుపుకొనడానికి సంతోషంలో పాలుపంచుకునేందుకు జకాత్ ఉపయోగపడుతుంది.

**రంజాన్ నెలలో ఫిత్ర తప్పనిసరిగా ఇవ్వాలి:**


రంజాన్ జకాత్ తో పాటు ఫిత్రా దానానికి రంజాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. మూడు పూటల తిండికి ఒంటినిండా బట్టకు నోచుకోని పేదవారు ఎంతోమంది ఉన్నారు. ఇలాంటి అభాగ్యులకు, పేదవారికి పండుగ సందర్భంలో దానం చేయాలని ఇస్లాం దీన్ ధర్మం ఉద్బోదిస్తూవుంది. దీనినే ఫిత్రా దానం అని పిలుస్తారు. ఉపవాసవ్రతాలు విజయవంతంగా ముగిసినందులకు దేవుడి పట్ల కృతజ్ఞతగా పేదలకు ఈ ఫిత్రాదానం విధిగా అందజేస్తారు. ఈ ఫిత్రాదానంలో 50 గ్రాముల తక్కువ రెండు కిలోల గోధుమలను గానీ, దానికి సమానమైన ఇతర ఆహారధాన్యాలను గానీ, దానికి సమానమైన ధనాన్ని గానీ పంచిపెట్టాలి. ఫిత్రదానం కుటుంబంలోని సభ్యులందరి తరపున పేదలకు అందజేయాలి. పుణ్యం దక్కుతుందనే నమ్మకం ఉంది. దైవ ప్రవక్త ఫిత్రాధానాన్ని విధిగా నిర్ణయించడానికి కారణం ఉపవాస వ్రత నియమాన్ని పాటించే సమయంలో హృదయంలో కలిగే చెడు తలంపులు, ఆలోచనలు, నోటినుంచి వెలువడే అసత్యాలు, పనికిమాలిన మాటలు వంటి పొరపాట్లు జరుగుతూ వుంటాయి. ఇలాంటి అనాలోచిత పొరపాట్లు అన్నీ ఫిత్రాదానం వల్ల క్షమించబడతాయి అని ముహమ్మద్ ప్రవక్త గారు తెలిపారు.

**ఎంతో ఆత్మీయ సోదర భావంతో ఇఫ్తార్:**

రంజాన్ నెలలో జరిగే ఇఫ్తార్ విందుల్లో ఆత్మీయత సహృద్భావాలు ప్రసుప్తమవుతాయి. పరస్పర ధోరణికి, విశాల ఆలోచనా దృక్పథానికి ఇవి నిదర్శనం. ఈ విధంగా పవిత్ర ఆరాధనలకు ధార్మిక చింతనకూ, దైవభక్తికీ, క్రమశిక్షణకూ, దాతృత్వానికి రంజాన్ నెల ఆలవాలం అవుతుంది. మనిషి సత్ప్రవర్తన దిశలో సాగడానికి ముహమ్మద్ ప్రవక్త గారు సూచించారు.

**ఈద్ ఉల్ ఫితర్ నమాజ్:**

ఉదయం పొడుపుతో రమదాన్ ఉపవాస దీక్షలు విరమించి మరుసటి దినాన్ని ఈద్ ఉల్ ఫితర్ పండుగగా నిర్ణయిస్తారు. అల్లా రక్షణ, కరుణ అందరూ పొందాలన్న ఆశయంతో ఈద్గాలో బారులుతీరి పండుగ నమాజు చేస్తారు. కొత్త వస్త్రాలు, పరిమళ ద్రవ్యాలతో వాతావరణమంతా ఆహ్లాదకరమవుతుంది. ధనిక, బీద తారతమ్యం లేక, సహృదయాలతో సద్భావనలతో ఆలింగనం చేసుకుంటారు. ద్వేషాలన్నీ సమసి ప్రేమపూరిత భావం ఇనుమడిస్తుంది. ప్రత్యేకంగా సేమ్యాతో చేసిన ఖీర్ తినిపించుకొని ముస్లింలే కాక ముస్లిమేతర సోదరులు కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. మానవుల మధ్య నెలకొన్న వర్గ వైషమ్యాలు తొలగించి అందరిలో ఆధ్యాత్మిక చింతన కలిగించి చిరుజీవితాన్ని ఆనందంతో నింపి పుణ్యకార్యాల వైపు దృష్టి మరల్చే రంజాన్ మాసం చైతన్యాన్ని కలిగించి ముందుకు సాగే ధైర్యాన్నిస్తుంది. రంజాన్ పండుగను పేద, ధనిక తేడా లేకుండా అత్యంత భక్తి ప్రవత్తులతో జరుపుకుంటారు. ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు ధరించి రంజాన్ పండుగ నమాజును ఊరిబయట నిర్ణీత ప్రదేశాలైన ఈద్‌గాహ్ లలో చేస్తారు. అనంతరం ఒకరికొకరు ఈద్‌ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. అనంతరం తమ పూర్వికుల సమాధుల వద్దకు వెళ్లి పూలు చల్లి, ఖురాన్ పఠించి తమ పూర్వికులకు స్వర్గలోక ప్రాప్తి కోసం ప్రత్యేక దుఆలు చేస్తారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో చేసే ప్రార్థనలు ఫలించాలని, ఆ అల్లా దయతో ప్రలందరికీ మంచి జరగాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదర సోదరీమణులందరికి అల్లా దీవెనలు మెండుగా ఉండాలని కోరుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే రామావత్ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, కేతావత్ బిల్యా నాయక్, వద్త్య రమేష్ నాయక్, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పేర్కొన్నారు.





## బొంగర్ల ఏసోబు మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు సంతాపం

**కుక్కడం గ్రామంలో బాధితులను పరామర్శించిన నాయకులు**

**మాడుగులపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 17 జనంసాక్షి :**

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన బొంగర్ల ఏసోబు అకాల మరణం చెందడం పట్ల మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఏసోబు మరణవార్త తెలుసుకున్న ఆయన మంగళవారం గ్రామానికి చేరుకుని, మృతుడి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం విషాదంలో ఉన్న ఏసోబు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు ఒక మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబానికి పార్టీ పరంగా, వ్యక్తిగతంగా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు కుక్కడం స్థానిక సర్పంచ్ ప్రసన్న రాబర్ట్ మాడుగులపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబాయ్?వేములపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోవిందరెడ్డివీరితో పాటు స్థానిక నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొని ఏసోబు మృతికి సంతాపం ప్రకటించారు.

## జెఈఈ మెయిన్స్‌లో కేఎల్ఎన్ విద్యార్థుల ప్రభంజనం..



**మిర్యాలగూడ ( ఫిబ్రవరి 18) జనంసాక్షి:** జెఈఈ మెయిన్స 2026 ఫలితాలలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన కే ఎల్ ఎం జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కళాశాలకు చెందిన పి.శ్రీవల్లి 95.86, సిహెచ్ మౌనిక 95.48, అస్మా 91.48, ఐచ్చిక 90.50, కే శివ చరణ్ ఇంటి పర్సనీటైల్స్ సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించి ఎన్ఐటీ కాలేజీ లలో సీట్లు పొందనున్న విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్, డైరెక్టర్లు రనరేందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, పి ఎల్ రెడ్డి లు అభినందించారు.

## ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

- సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్
- 28, 30 ,32 వార్డుల కౌన్సిలర్లకు ఘన సన్మానం



**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):**

నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో గల శ్రీరామసాయ బృందావన్ కాలనీలో 28, 30, 32 డివిజన్ల సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు ,దండి శ్రీజ, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి ని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. అలాగే దండి సురేష్ దంపతులను పూలమాలలు వేసి, సెలవులతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ… అధికారం ఉన్న లేకున్నప్పటికీ ఈ ప్రాంతాన్ని సిపిఐ పార్టీ అభివృద్ధి పథంలో నడిపించింద న్నారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీలో ప్రజల వాయిస్ను వినిపించే అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. మున్ముందు కూడా డివిజన్లో అభివృద్ధి తో పాటు ప్రజల తలలో నాలుకగా సిపిఐ పార్టీ కౌన్సిలర్లు నిరంతర శ్రామికులుగా సేవలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ నాయకులు టీవీ రెడ్డి, అయ్యగారు, గుడివాడ శ్రీను, సాయి, వెంకట్ రెడ్డి, అంజయ్య, నాగమణి మేడం, సారధి , రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా రథోత్సవం

**మేళ్లచెరువు( జనంసాక్షి)**

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువులోని స్వయంభూ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవం (రథం ఊరేగింపు) వైభవంగా జరిగింది . దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయంలో, శివలింగంపై గంగాజలం ఊరడం విశేషం. శివరాత్రికి స్వామి, అమ్మవార్ల కల్యాణం, అనంతరం భక్తుల జయజయధ్వానాల మధ్య రథోత్సవం నిర్వహిస్తారు.

**మేళ్లచెరువు శివాలయం రథోత్సవ విశేషాలు:**

రథోత్సవం (రథం ఊరేగింపు) మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగే ప్రధాన ఘట్టం. శివలింగేశ్వర స్వామి రథంపై భక్తులకు దర్శనమిస్తారు.మేళ్లచెరువు స్వయంభూ శంభులింగేశ్వర స్వామి ఆలయం తెలంగాణలోని ముఖ్యమైన శైవ క్షేత్రాలలో ఒకటి.శివలింగం శిరస్సు భాగం నుండి నిత్యం నీరు ఊరుతుండడం ఇక్కడి అద్భుతం. ఈ నీటిని తీర్థంగా ఇస్తారు.హన్మకొండ వేయి స్తంభాల గుడి నుండి శివుడు ఇక్కడికి వచ్చి వెలిశాడని స్థానికులు నమ్ముతారు. రథోత్సవ సమయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, స్వామివారికి పూజలు నిర్వహిస్తారు.



## బాధలో ఉన్న కుటుంబానికి భరోసా అయిన నరసన్న

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 17 (జనం సాక్షి):**

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ 1వ వార్డుకు చెందిన నోముల వెంకట్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇటీవల మృతి చెందారు. ఈ ఘటనతో తీవ్ర విషాదంలో మునిగిపోయిన కుటుంబాన్ని పరామర్శిస్తూ బీఆర్ఎస్ పార్టీ 1వ వార్డ్ ఇంచార్జి సన్న నర్సింహ యాదవ్ ఆర్థిక సహాయంగా రూ.5,000 అందజేశారు. తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సేవాభావంతో ముందుకు సాగుతున్న సన్న నర్సింహ యాదవ్ ను స్థానికులు అభినందించారు. బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన నరసన్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):**

మండల పరిధిలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు గత ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో జూనియర్ అసిస్టెంట్ చంద్రకళకు వినతి పత్రం సమర్పించారు. మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ, వేతనాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలు చెల్లించాలని, లేకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొమ్ము బాబు, ఉపాధ్యక్షులు ఉపేందర్, సహాయ కార్యదర్శులు శంకరయ్య, స్వామి, నాయకులు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



### ఈనెల 23 న నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

## ఉత్సవాలను జయప్రదం చేయండి



**హాలియా, ఫిబ్రవరి 17 జనంసాక్షి:**

ఈనెల 23 న శ్రీ సంత్ సేవాలాల్ మహా రాజ్ 287వ జయంతి ఉత్సవాలను హాలియా పట్టణంలోని బంజారా భవన్లో నిర్వహిస్తున్నామని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగర్జున సాగర్ నియోజక వర్గ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్ ప్రజలకు తెలిపారు. మంగళ వారం హాలియా గెస్ట్ హౌస్ లో వివిధ గిరిజన సంఘాల నాయకుల తో సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం కోసం చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాల ఆఊాధ్యా దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15న రమావత్ బీమా నాయక్ ధర్మీబాయి పుణ్య దంపతులకు ఐదవ సంతానం కలిగి 12వ ఏటనే మేరమ్మ అమ్మవారి భక్తునిగా మారి దైవాంశభూతునిగా తన ఆధ్యాత్మిక శక్తితో బంజారాలను ఏకం చేసి దాదాపు రెండున్నర దశాబ్దాల క్రితమే రాయలసీమ కర్ణాటక తెలంగాణ ప్రాంతాలలో విశేషంగా సంచరించి సుస్థిర సమాజం కోసం లంబాడీలను ఏకతాటిపై నడిపించిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అని కొనియాడారు. కేవలం లంబాడీలకే కాక ఆయన ప్రజలందరికీ ఆరాధనీయుడే అని అన్నారు ఈ నెల 23న హాలియా బంజారా భవన్లో నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను గిరిజన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ బాబురావు నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంగోతు భగవాన్ నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగోతు రవి నాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమావత్ రవి నాయక్, నియోజకవర్గ కోశాధికారి నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అనుముల మండల అధ్యక్షులు నాయక్ ఉద్యోగ సంఘం నాయకులు వెంకట్రాం నాయక్ డాక్యు నాయక్ లౌక్య నాయక్ వివిధ గిరిజన సంఘం నాయకులు సర్దార్ నాయక్ నాగేందర్ నాయక్ నరేష్ నాయక్ లాలూ నాయక్ దత్తు నాయక్ అశోక్ నాయక్ లాలూ నాయక్ జాటోత్ రాములు నాయక్ శ్రీను నాయక్ సైదా నాయక్ మోతిలాల్ నాయక్ బ్యూరో నాయక్ బక్షా బాబూజీ నాయక్ మత్రియ నాయక్ మంత్రి భాయ్ మన్యా నాయక్ ప్రదీప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# రూ.2కోట్ల బీమా సొమ్ము కోసం.. పథకం ప్రకారమే హత్యాయత్నం

## ✧ నిందితులు అరెస్టు ✧ వివరాలు వెల్లడించిన ఎస్సై మేడా ప్రసాద్

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 17 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- బీమా సొమ్ము కోసం స్నేహితుడిపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితులను బూర్గంపహాడ్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు పోలీసుస్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మేడా ప్రసాద్ కేసు వివరాలను వెల్లడించారు. ఆంధ్రాలోని ఎటపాక మండలం గన్నవరం గ్రామానికి చెందిన కట్టా యశ్వంత్ 14న రాత్రి మండల పరిధిలోని మోతే పట్టీనగర్ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రమాదానికి గురై ఆసుపత్రి పాలయ్యాడని తెలుసుకుని యశ్వంత్ అత్త ములిశెట్టి రమ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారని, అవి రోడ్డు ప్రమాదానికి గురై తగిలిన దెబ్బలు కావని భద్రాచలానికి చెందిన కట్టా సాయిదీపక్, భానుప్రకాష్ అనే వ్యక్తులు ఇన్సూరెన్స్ డబ్బుల కోసం హత్యాయత్నం చేశారని అనుమానం వ్యక్తం చేశారన్నారు. ఆమె ఫిర్యాదుతో కేసునమోదుచేసి దర్యాప్తు చేపట్టామన్నారు. అయితే మంగళవారం సాయంత్రం కట్టా సాయిదీపక్, భానుప్రకాష్లు కారులో వెళు తుండగా వారిని అదుపులోకి తీసుకుని విచారించగా యశ్వంత్కు వారిద్దరూ స్నేహితులుగా చెప్పారన్నారు. భానుప్రకాష్ యాక్సెస్ బ్యాంకులో సేల్స్ ఆఫీసర్గా పనిచేస్తున్నాడని గత ఏడాది నవంబర్ నెలలో కట్టా యశ్వంత్ పేరుమీద వీరిద్దరూ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకుని నామినీగా కట్టా సాయిదీపక్కు ఉన్నారన్నారు. పథకం ప్రకారం 14న రాత్రి కట్టా యశ్వంత్ నీ మోతే సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు తీసుకువెళ్లి అక్కడ అతనికి మద్యం తాగించారు. తిరిగి స్కూటీపై ఎక్కే సమయంలో వెనుక నుంచి రాడ్డుతో యశ్వంత్ పై దాడిచేసి



హత్యాప్రయత్నం చేశారన్నారు. అయితే అతను చనిపోతే రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి తనకు వచ్చే రూ. 2కోట్ల బీమా సొమ్ము తీసుకోవచ్చని ఈ నేరానికి పాల్పడినట్లు నేరం అంగీకరించారని ఎస్సై తెలిపారు. హత్యాయత్నానికి కారణమైన సాయిదీపక్, భానుప్రకాష్లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో కిష్టారం కార్యదర్శికి గాయాలు

**టేకులపల్లి,ఫిబ్రవరి 17(జనంసాక్షి):**



రోడ్డు ప్రమాదంలో కిష్టారం గ్రామపంచాయతీ కార్యదర్శి మాలప్రోలు సతీష్ కు గాయాలైన సంఘటన కారుకొండ క్రాస్ రోడ్డు సమీపాన ఇల్లందు,కొత్తగూడెం ప్రధాన రహదారిలో మంగళవారం జరిగింది. టేకులపల్లి మండలం సులానగర్ గ్రామానికి చెందిన మాలప్రోలు సతీష్ మండల పరిధిలోని కిష్టారం గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తు న్నారు.సతీష్ విధులు ముగించుకొని మోటార్ సైకిల్ పై సులానగర్ కి వస్తున్న క్రమంలో కారుకొండ రామవరం క్రాస్ రోడ్డు సమీపాన కొత్తగూడెం వైపు నుండి వస్తున్న లారీ వెనకాల నుండి ఢీ కొట్టింది. దీంతో మోటార్ సైకిల్ పై నుండి పడిపోయిన సతీష్ కు కుడి చేయి విరగడంతోపాటు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. టేకులపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్న వితరణ

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**



వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ హుజూర్ నగర్ వారి ఆధ్వర్యంలో అమావాస్య అన్న వితరణ కార్యక్రమం మంగళవారం పట్టణంలో నిర్వహించామని వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ కరాలపాటి పాపారావు అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మందికి అమావాస్య అన్న వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గెల్లి రవి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి గుండా ప్రవీణ్, ఆర్ఎస్ ఉప్పల్ రామ్ నరేష్, వాసవి క్లబ్ అధ్యక్షులు వీరవెల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు, కోశాధికారి కాళంగి నరసింహారావు, వాసవి వనిత క్లబ్ లెజెండ్ జోనల్ చైర్మన్ పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు పెనుగొండ రాజ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెచ్చ శ్యామల, కోశాధికారి ఆరేటి లక్ష్మి, వూరె వెంకయ్య, బూరుగు శ్రీనివాసరావు, పెంద్యాల నాని, ఉప్పలంచు సతీష్, గుడిపాటి ప్రవీణు స్వామి, గోపి, అత్తులూరి నరసింహారావు, మురళి, పురుషోత్తం, మాధవ్, శేఖర్, చంద్రశేఖర్, మట్టపల్లి శ్రీమన్నారాయణ, చేపూరి లక్ష్మణ్ (వీడియో) , ఆంజనేయులు, చిరంజీవి, గణేషు, అంజి, చేపూరి అనంతరాములు, తిపిరిశెట్టి ప్రవళిక, హరీష్, చిలంచర్ల గీత, ఆనంద్, సోమిశెట్టి స్రవంతి, మౌనిక, పావని తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు ప్రారంభం

నూతనకల్ ఫిబ్రవరి 17 ( జనం సాక్షి)

ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి మంగళవారం సిసి రోడ్డు ప్రారంభించిన సర్పంచ్ పాండవుల లింగయ్య, దర్శనపల్లి గ్రామంలో ఎస్టీ కాలనీలోని సేవాలాల్ మహారాజ్, దుర్గామాత ఆలయాల వద్ద సీసీ రోడ్డు సాంక్షన్ చేయించి పనులు మొదలు పెట్టడం జరిగింది సర్పంచి చేస్తున్న అభివృద్ధికి గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ను కలిసిన ఆర్గానిక్ ఆదర్శ రైతు

**బూర్గంపహాడ్ జనవరి 17 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఆదర్శ రైతు యారం లక్ష్మిరెడ్డి మంగళవారం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డితో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసి ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేసిన మిర్చిని ఆయనకు చూపించారు. గత మూడేళ్లుగా ఆర్గానిక్ మిర్చి 341 రకాలను పండించి స్థానికంగా ఉన్న రైతులకు మార్గదర్శకంగా నిలిచారు. 2009 నుంచి ఇప్పటివరకు ఎలాంటి ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకుండా పూర్తిగా ఆర్గానిక్(సేంద్రియ) పద్ధతిలోనే వ్యవసాయ సాగు చేస్తూ పర్యావరణ హితం, ఆరోగ్యకరంగా పంటలు పొందుతున్నాడు. ఆదర్శ రైతు పండించిన ఆర్గానిక్ పంటలను గత ఏడాది ఐటీడీఏ పీవో రాహుల్ స్వయంగా పరిశీలించి ప్రశంసించారు. అంతేకాకుండా వ్యవసాయశాఖ మంత్రి సైతం ఫోన్లో అభినందనలు తెలిపారు. ఆదర్శ రైతుగా మీరు సేంద్రియ పద్ధతిలో పండిస్తున్న పంటలను పలువురు రైతులు ఆదర్శంగా తీసుకోవడం గొప్ప విషయమని రెండు, మూడు రోజుల్లో పండించే పంటలను స్వయంగా వచ్చి పరిశీలిస్తానని కలెక్టర్ చెబుతూ రైతును ప్రత్యేకంగా అభినందించారు.

# ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

## ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్

**కారేపల్లి, ఫిబ్రవరి17 జనంసాక్షి) :**




సింగరేణి మండల పరిధిలోనే గ్రామపంచాయతీలలో ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలను ఆయన తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ లలో గల డంపింగ్ యార్డులు, పల్లె ప్రకఅతి వనాలను ఆయన పరిశీలించారు. అప్పాయిగూడెం గ్రామంలో నిర్మాణం జరుగుతున్న గ్రామపంచాయతీ కార్యాలయ పనులను ఆయన పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఫోన్లో కోరారు. నిర్మాణ సమయంలో క్యూరింగ్ చేయాలని, భవనిర్మాణ పనులు పట్టిష్టంగా చేపట్టాలని కాంట్రాక్టర్ కు ఎంపీవో సూచించారు. ఈసందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ 41 గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూళ్లలో తగిన చర్యలు చేపట్టాలన్నారు. నూరు శాతం పన్నులు వసూళ్లు చేయటం ద్వారా జిల్లాలో సింగరేణి మండలాన్ని ప్రథమ స్థానంలో ఉండేలా కార్యదర్శులు, సిబ్బంది కఅషి చేయాలన్నారు. ఇంటి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం, దుర్వినియోగం చేసినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గుండెపోటుతో యువకుడి మృతి

**కారేపల్లి, ఫిబ్రవరి17 జనంసాక్షి) :**



గుండెపోటుతో యువకుడు మృతి చెందిన ఘటన కారేపల్లిలో చోటుచేసుకుంది. గార్లవోడ్డు లక్ష్మినర్సింహా స్వామి ఆలయ మేనేజర్గా పని చేస్తున్న గణితి నారాయణ కుమారుడు గణితి సాయిచంద్ర(24) బిపార్మసీ పూర్తి చేసి హైదరాబాద్ ప్రయివేటు కంపెనీలు ఉద్యోగం చేస్తున్నాడు. సోమవారం రాత్రి సమయంలో నలతగా ఉందని కూకట్పల్లిలోని మెడికల్ షాపులో మందుల కోసం వెళ్ళాడు. మందులు కొనుగోలు చేస్తూనే కుప్పకూలి పోయాడు. షాపు సిబ్బంది సీపీఆర్ చేసిన ఫలితం లేకుండా పోయింది. షాపు ఓనర్ పోలీసుకు పిర్యాదు చేయటంతో పోలీసులు మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. చేతికి అందిన కుమారుడు మృతితో కుటుంబ సభ్యులు రోధనలు అక్కడికి వచ్చిన వారికి కంటతడి పెట్టించాయి.



# అనారోగ్యంతో ఉపాధ్యయుడు మృతి

**కారేపల్లి, ఫిబ్రవరి 17 జనంసాక్షి) :**

కారేపల్లిలో అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొమ్ము సత్యనారాయణ(58) మంగళవారం మృతి చెందాడు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించటంతో మృతి చెందాడు. మృతదేహాన్ని అంబేద్కర్ యువజన సంగం నాయకులు. వివిధ పార్టీల నాయకులు సందర్శించి నివాళ్లు అర్పించారు. నివాళ్లు అర్పించిన వారిలో అంబేదర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఆదెర్ల రాములు, వివిధ పార్టీలనాయకులు అజ్మీర బిచ్చానాయక్, ఆదెర్ల అంజయ్య, పాల వెంకటేశ్వర్లు, పేర్ని వెంకటేశ్వర్లు, డొంకెన రవీందర్, జడల కళ్యాన్, సోమందుల నాగరాజు తదితరులు ఉన్నారు.

# ఘనంగా అపర భగీరధుడు, తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



**నూతనకల్ (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం నూతనకల్ మండల కేంద్రములో బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కటింగ్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప మహనీయుడు కెసిఆర్ అని అన్నారు.





**మాడుగులపల్లి ప్రతినిధి జనంసాక్షి :**
నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం కొత్తగూడెం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సంగం శివ నేతృత్వంలో ఈ వేడుకలను గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో కేసీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.



**రామన్నపేట, (జనంసాక్షి):**
బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను రామన్నపేటలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ సెంటర్ లో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.





**పి.ఏ.పల్లి, ఫిబ్రవరి 17 (జనంసాక్షి)**
అపర భగీరథుడు పేదల పెన్నిధి తెలంగాణ రాష్ట్రనీ సాధించిన ప్రియతమ మహానేత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు మన తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా పి.ఏ.పల్లి,గుడిపల్లి మండల కేంద్రాలలో ఉమ్మడి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలుగురి వల్లపు రెడ్డి ఆధ్వర్యంలో, నాయకులు,కార్యకర్తలు కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మేడారం సర్పంచ్ గొంగడాల వెంకటయ్య,వద్దిపట్ల సర్పంచ్ రాయన బోయిన శ్రీను,బిసి సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, మండల ఉపాధ్యక్షులు మాదా సుధాకర్ గౌడ్,నాయకులు వంగాల కృష్ణారెడ్డి, పేర్ల రవి,వార్డు సభ్యులు నారాయణదాస్ వెంకటయ్య,పేర్ల నాగేంద్ర బాబు, ధర్మాపురం కోటేష్, రమణంపల్లి వెంకటయ్య,నరేందర్,పరమేష్,గోలి గిరి, దామోదర్,విష్ణు,అచ్యుత్,జనార్ధన్,లోకేష్ వివిధ మండలాల నాయకులు, భీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



**మిర్యాలగూడ జనంసాక్షి:**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ జన్మదినం,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ పుట్టినరోజు వేడుకలు మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కేక్ కట్ చేసి కెసిఆర్, తన తనయుడు నల్లమోతు సిద్దార్థ లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నల్లమోతు సిద్దార్థ పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ టిఆర్ఎస్ నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రక్తదానం నిర్వహించారు.




**పెన్ పహాడ్, (జనంసాక్షి) :**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గ్రామ శాఖ అధ్యక్షుడు ఒగ్గు గోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ అభివృద్ధి ప్రదాత, నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



**హాలియా జనంసాక్షి :**
తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు హాలియా రెండో వార్డ్ లో కారంపూడి కవిత రాజు ఆధ్వర్యంలో.. అక్షర కిరణం మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో వారితో కలిసి కేక్ కట్ చేసి దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో సురభి రాంబాబు వెంకటేశ్వర్లు మధుసూదన్ రాజు నంద్యాల ముత్యం రెడ్డి నర్సింగ్ శీను ఖాదర్ బాబా రియాజు ఊరకొండ. వెంకటయ్య సిద్దు మని. ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**పెద్దవూర జనంసాక్షి :**
పెద్దవూర మండల కేంద్రంలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్లో బిఆర్ఎస్ నాయకులు కేకులు కట్ చేసి,పటాసులు పేల్చి సంబరాలు చేశారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తెచ్చిన గాంధీ కెసిఆర్ అని అన్నారు.



**చంద్రుగొండ, జనంసాక్షి:**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు చంద్రుగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు సమీపంలోని దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ నరుకుల్ల సత్యనారాయణ, మాజీ గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూపతి రమేష్, ప్రవీణ్ ప్రకాష్, గ్రామ శాఖ అధ్యక్షుడు సూర, అంజన్ రావు, గాదె లింగయ్య, రామరాజు, ఉప్పతల గణేష్, రామకృష్ణ, కేలోత్ శ్రీను, చోటు, మల్లెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



**కల్లూరు జనంసాక్షి:**
కల్లూరు మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం కల్లూరు పట్టణ మెయిన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు డాక్టర్ లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ పలువురు పార్టీ శ్రేణులు అభిమానుల సమక్షంలో కెసిఆర్ జన్మదిన వేడుకల కేక ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు.



**పెనుబల్లి జనంసాక్షి:**
పెనుబల్లి గ్రామంలో కోటగిరి సుధాకర్ బాబు నివాస గృహంలో మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు ఆధ్వర్యంలో సర్పంచ్ భాణోత్ పాప కేక్ కట్ చేసి స్వీట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ జీవితచరిత్ర కు సంబంధించిన డైరీ ని, క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

# సకల జనుల సంక్షేమ కేసీఆర్‌తోనే సాధ్యం

## కారేపల్లి ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుక



**హుజూర్ నగర్ (జనంసాక్షి) :**
తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి, సాధించిన తెలంగాణను సంక్షేమ అభివృద్ధి పథకాలతో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన ఉద్యమ నేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలను హుజూర్ నగర్ పట్టణ, రూరల్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అడ్డరోడ్ సెంటర్లో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.



**దేవరకొండ జనంసాక్షి :**
మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం దేవరకొండ పట్టణంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ నాయక్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కెసిఆర్ తలపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు పేద ప్రజలందరికీ బాసటగా నిలిచాయని గుర్తు చేశారు.

**హాలియా జనంసాక్షి :**



తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను. హాలియాలోని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగతు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి. మిఠాయిలు పంచిపెట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్ట పేద ప్రజల జీవితాలు వెలుగు నింపిన మహానీయుడని. ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




**భువనగిరి (జనంసాక్షి):**
భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మాజీ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72 వ జన్మదిన సందర్భంగా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు డా. ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణి చేశారు. అనంతరం వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



**భువనగిరి (జనంసాక్షి) :**
భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాధకుడు జాతిపిత తోలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72 వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా కే.సి.ఆర్ జన్మదిన వేడుకలు నాగిరెడ్డిపల్లి చౌరస్తాలో టపాసులు పేల్చి భువనగిరి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి చేతుల మీదిగా కేక్ కట్ చెయ్యడం జరిగింది.



**సూర్యాపేట (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.



**గుర్రంపోడు (జనంసాక్షి):**
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాలకు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మండల కేంద్రంలో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.



**చండూరు (జనంసాక్షి):**
చండూరు మండల కేంద్రము లో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



**కారేపల్లి,జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు(కేసీఆర్) జన్మదిన వేడుకలు కారేపల్లిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



**వలిగొండ (జనంసాక్షి) :**
మండలంలోని మొగిలిపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత ,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలకు ముఖ్య అధితిగా శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



**నాంపల్లి (జనంసాక్షి) :**
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజు సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తాలో నాంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.



**గుర్రంపోడు (జనంసాక్షి) :**
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదినాన్ని పురస్కరించుకుని గుర్రంపోడు మండలంలోని పాశంవారిగూడెంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు అంబరాన్నంటాయి.



**తుంగతుర్తి (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టి రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు మంగళవారం తుంగతుర్తిలో మెయిన్ రోడ్ పై తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ 72 వ జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.